కొత్తగూడెం కార్పొరేట్,ఇల్లందు ఏరియాలో

## ఐఎన్టీయూసీ ఘనవిజయం




2 లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 28, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# గుర్తింపు సంఘం ఎన్నికల్లో నువ్వా... నేనా

- యావత్ సింగరేణిలో 95% పోలు
- 39805 ఓట్లకు గాను 37451 ఓట్లు పోలింగ్
- అన్ని ఏరియాల్లో ప్రారంభమైన కౌంటింగ్
- ఎఐటియుసి, ఐఎన్టియుసిల మధ్య ప్రధాన పోటీ
- తొలి ఫలితం ఇల్లందు, చివరగా శ్రీరాంపూర్ వెలువడే అవకాశం

2 లో..






కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వరంగ సంస్థ అయిన యావత్ సింగరేణిలోని 11 ఏరియాల్లో బుధవారం గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల ఆధారంగా యావత్ సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ప్రధానంగా జాతీయ కార్మికసంఘాల మధ్యనే పోటీ నెలకొంది. సుమారు ఏడేళ్ళవరకు గుర్తింపు సంఘంగా కొనసాగిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఈ ఎన్నికల ప్రక్రియ ప్రారంభంలోనే ఎన్నికల్లో పోటీ చేసేది లేదంటూ రాష్ట్ర సంఘం నాయకులతో పాటు కిందిస్థాయి నాయకులు సైతం ఎవరికివారు ప్రచారం చేసుకున్నారు.

## సమస్యలు లేని మున్సిపాలిటీని నిర్మించుకుందాం

- మౌలిక వసతుల కల్పనకు కౌన్సిల్ ప్రాధాన్యత
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని



2 లో..

### పత్తికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

20 క్వింటాళ్ల దగ్ధం...
రూ. 1.20 లక్షల పంట నష్టం



5 లో..

## ఏఐటీయూసీని ఆదరించిన కార్మికులకు అభినందనలు

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



2 లో..

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థ గుర్తింపు సంఘ ఎన్నికల్లో ఏఐటీయూసీని ఆదరించి కార్మికవర్గానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

## నేటి నుండి ప్రజా పాలన కార్యక్రమం

- పకడ్బందీగా నిర్వహించాలి -విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు
-టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. కార్యక్రమం నిర్వహణపై బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



2 లో..

# గుర్తింపు సంఘం ఎన్నికల్లో నువ్వా... నేనా





రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కెంగర్ల మల్లయ్య, అధ్యక్షులు బి.వెంకటరావు, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డిలు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగానే యూనియన్‌కు రాజీనామా చేయడంతో కిందిస్థాయి క్యాడర్‌లో కూడా నిరూత్సహ పడింది. అయినప్పటికి కూడా ఆ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటన చేయడంతో కిందిస్థాయి నాయకుల నుండి పై స్థాయి నాయకుల వరకు పోటీ చేస్తున్నామని ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీకి అనుబంధంగా ఉన్న ఐఎన్‌టియుసి గెలిపించుకునేందుకు సింగరేణి ఏరియాలోని 12 మంది శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రులు సైతం ఒక్కట్రెండు రోజుల్లో సుడిగాలి పర్యటన జరిపి కార్మికవర్గాన్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. అలాగే ఈ ఎన్నికల్లో తమదే విజయమంటూ ఆది నుండి ప్రచారం చేసుకుంటున్న సిపిఐ అనుబంధ ఎఐటియుసి నాయకులు ఈ ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా గెలుపొందేందుకు అహర్నిశలు కృషి చేశారు. సర్కారు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ వల్ల కార్మికవర్గంతో పాటు సంస్థ కూడా ఎంతగానో నష్టపోయిందని ప్రచారం చేస్తూ కార్మికులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఎఐటియుసి, ఐఎన్‌టియుసి సంఘాల మధ్యనే పోటీ ఉంటుందన్న ప్రచారం మాత్రం జోరుగా జరుగుతుంది. కాగా బిఎంఎస్ అన్ని ఏరియాలపై దృష్టి సారించినప్పటికి ప్రధానంగా సింగరేణి కార్పోరేట్ ఏరియాలో కైవసం చేసుకునేందుకు ఆ యూనియన్ జాతీయ కార్యదర్శి పి.మాధవనాయక్, జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డిలు ప్రచారం కొనసాగించారు. ఈ ఎన్నికల్లో 12 కార్మికసంఘాలు ఎన్నికల బరిలో నిలిచాయి. 7వ దఫా జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లోని 39805 మంది కార్మికులు, ఉద్యోగులకు గాను 37451 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. రామగుండం-1 ఏరియాలో 5,384 ఓట్లకు గాను 5044 ఓట్లు పోలయ్యాయి. రామగుండం-2లో 3556 ఓట్లకు గాను 3369 ఓట్లు పోలయ్యాయి, రామగుండం-3లో 3884 ఓట్లకు గాను 3612 ఓట్లు, భూపాల్‌పల్లిలో 5442 ఓట్లకు గాను 5123 ఓట్లు, బెల్లంపల్లిలో 996 ఓట్లకు గాను 959 ఓట్లు నమోదు కావడం జరిగింది. మదమర్రిలో 4835 ఓట్లకు గాను 4515 ఓట్లు, శ్రీరాంపూర్‌లో 9127 ఓట్లకు గాను 8491 ఓట్లు, కొత్తగూడెం ఏరియాలో 2326 ఓట్లకు గాను 2207 ఓట్లు పోలయ్యాయి. ఇల్లందు ఏరియాలో 614 ఓట్లకు గాను 604 ఓట్లు, మణుగూరులో 2450 ఓట్లకు గాను 2378 ఓట్లు, కార్పోరేట్ ఏరియాలో 1191 ఓట్లకు గాను 1149 ఓట్లు పోలయ్యాయి. అలాగే హైద్రాబాద్‌లోని సింగరేణి భవన్‌లో 84 ఓట్లకు గాను 78 ఓట్లు పోలయ్యాయి. సింగరేణి వ్యాప్తంగా 95 % పోలింగ్ నమోదు కావడం జరిగింది.

**- ప్రారంభమైన ఓట్ల కౌంటింగ్**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ఓటింగ్‌ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు పూర్తి కాగానే అదేరోజు సాయంత్రం 7 గంటలకు 11 ఏరియాల్లో ఓట్ల కౌంటింగ్‌ను ప్రారంభించారు. కేంద్ర కార్మికశాఖ డిప్యూటి లేబర్ కమీషనర్ శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా పోలింగ్‌ను, కౌంటింగ్‌ను ప్రారంభించారు. సింగరేణి అధికారులు, సిబ్బంది ఎన్నికల పర్యవేక్షణ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటికి ముందుగా ఇల్లందు ఏరియా ఫలితం వెలువడే అవకాశముండగా చివరగా శ్రీరాంపూర్ ఏరియా ఫలితం వెలువడే అవకాశ కనిపిస్తుంది. ఏ ఏరియాకు ఆ ఏరియాలో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటికి బరిలో నిలిచిన 12 కార్మిక సంఘాలు కావడంతో ఎవ్వరికి ఎన్ని ఓట్లు వచ్చాయనే విషయం వెలువడే వరకు జాప్యం జరుగుతుందన్న సమాచారం. సింగరేణిలో 7వ దఫా జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలను ఎఐటియుసి, ఐఎన్‌టియుసి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఫలితాలు ఎలా ఉంటాయో ఆయా కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు ఎదురుచూపులు చూడక తప్పదు.

## నేటి నుండి ప్రజా పాలన కార్యక్రమం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన ప్రజలతో అధికారులు సిబ్బంది మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహారించాలని చెప్పారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారెంటీలైన మహాలక్ష్మి, గృహ జ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరిస్తారని చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ప్రతి రోజు రెండు పూటలా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. నిర్దేశించిన సమయం ప్రకారం గ్రామసభ ఠంచనుగా ప్రారంభించాలని, సిబ్బంది ముందుగానే సభా కార్యక్రమనికి చేరుకోవాలని చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామ, వార్డుల సభలలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. గ్రామసభలు నిర్వహించే గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల వద్ద మహిళలకు, వయోవృద్దు లకు, దివ్యాన్గులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుతో పాటు రద్దీ నియంత్రణకు కూపన్లు జారీ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటర్ల వద్ద సురక్షిత త్రాగునీరు, టెంట్లు, క్యూ లైన్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా పాలన సందర్భంగా మండల స్థాయి బృందాల ఏర్పాటు, గ్రామ సభ నిర్వహణపై ప్రతి ఇంటికి సమాచారం అందే విధంగా ముందుగానే గ్రామాలు, వార్డుల్లో దండోరా, సోషల్ మీడియా, ఫ్లెక్సీలు, సైన్ బోర్డ్స్ లౌడ్ స్పీకర్లు ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఉచితంగా అందచేస్తున్నామని, వాటిని పూరించడంలో అనుమానాలు నివృత్తికి హెల్ప్ డెస్క్ లతో పాటు విధులు కేటాయించిన సిబ్బంది దరఖాస్తు దారులకు సహకరించాలని సూచించారు. దళారుల బారిన పడొద్దని ప్రజలకు సూచించారు. ప్రజలను. ప్రలోభాలకు గురి చేసినా, దరఖాస్తులకు డబ్బులు తీసుకున్నా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఎలాంటి సందేహాలున్నా సమీపంలోని కేంద్రాలను కానీ గ్రామ, వార్డు ప్రత్యేక అధికారు ను సంప్రదించాలని చెప్పారు. ప్రతి దరఖాస్తుకు దరఖాస్తు నెంబర్ నమోదు చేయాలని అలాగే ప్రతి దరఖాస్తుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని ఆమె తెలిపారు.

## ఏఐటీయూసీని ఆదరించిన కార్మికులకు అభినందనలు



కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియాలో పోలింగ్ బూతులు సందర్శించి ఎన్నికల ప్రక్రియను వారు పర్యవేక్షించిన అనంతరం వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి మధ్యే పోటీ ఉంటుందన్నారు. గతంలో గుర్తింపు సంఘంగా పనిచేసిన టీబీజీకేఎస్ యాజమాన్య సంఘంగంగానే పని చేసిందని, కార్మికుల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టిందని, అందుకే టిజిబికెఎస్ కనీసం పోటీ ఇవ్వలేక పోయిందన్నారు. సర్కారు సంఘాలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని కార్మికులు గుర్తించి ఏఐటీయూసీ వైపు మొగ్గుచూపారన్నారు. ఈ ఎన్నికల్లో సర్కారు సంఘం కార్మికులను అన్నివిధాలుగా ప్రలోభాలకు గురిచేసిందని, అయినప్పటికీ కార్మికులకు సేవచేసే ఏఐటీయూసీని ఆదరించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో పనిచేసిన ఏఐటీయూసీ, సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులకు వారు అభినందనలు తెలిపారు.



## సమస్యలు లేని మున్సిపాలిటీని నిర్మించుకుందాం

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - సమస్యలు లేని మున్సిపాలిటీగా కొత్తగూడెం పట్టణాన్ని నిర్మించుకుందామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రధానంగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శ్వాశ్వత పరిష్కారం అన్వేషించాలని సూచించారు. ప్రజల మౌలిక అవసరాలైన త్రాగునీరు, అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాల వంటి సమస్యల పరిష్కారంకోసం పాలకవర్గం తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ లు నీటి పథకాలు ఏర్పటికోసం నిధులు రాబట్టేందుకు కృషిచేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు ప్రతి పేదవాడి దరి చేరే వేదంగా చొరవ చూపాలని, పథకాల అమలులో పైరవీలకు తావులేకుండా రాజకీయాలకతీతంగా ప్రజలకు అందించాలని అన్నారు. వార్డుల్లో, బస్తీల్లో నిర్వహించే ప్రజాపాలన గ్రామ, వార్డు సభలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలందరూ పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జి అర్జున్, మున్సిపల్ కమిషనర్ రఘు, ఎమ్మార్వో పుల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేట్,ఇల్లందు ఏరియాలో ఐఎన్టీయూసీ ఘనవిజయం

ఇల్లందు/ కొత్తగూడెం సింగరేణి సూర్య ( మేజర్ న్యూస్) -సింగరేణి కార్మిక ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేట్, ఇల్లందు ఏరియాలో ఐఎన్టియుసి ఘన విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేట్ లో ఐఎన్టియుసిఏ 587 ఓట్లు రాగా, ఏఐటియుసి కి 253 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా బి ఎం ఎస్ కు 263, సిఐటియు కు 42, టి జి బి కే ఎస్ కు 32 ఓట్లు రాగా ఐఎన్టీయూసీ ఏఐటీయూసీ మీద 234 ఓట్లమెజార్టీ సాధించింది. అదేవిధంగా ఇల్లందు డివిజన్లో ఐఎన్టీయూసీకి 310 ఓట్లు రాగా ఏఐటీయూసీ కి 254 ఓట్లు వచ్చాయి. 46 ఓట్ల మెజార్టీతో ఐఎన్టీయూసీ విజయం సాధించింది. ఐ ఎన్ టి యు సి కార్యకర్తలు ,కార్మికులు విజయోత్సవ సభలకు సిద్ధమయ్యారు. అదేవిధంగా బెల్లంపల్లి డివిజన్లో ఏఐటీయూసీ 122 ఓట్లతో ఐఎన్టీయూసీ పై విజయం సాధించింది.

## ఐఎన్టీయూసీ విజయోత్సవ ర్యాలీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**

ఇల్లందు డివిజన్లో ఐఎన్టీయూసీ ఘనవిజయం సాధించడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. 24 ఇంక్లైన్ ఏరియాలోని కమ్యూనిటీ హాల్లో జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం ఐ టి సి కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ డిఎస్పి కార్యాలయం మీదుగా గోవింద్ సెంటర్ కొత్త బస్టాండ్ బుగ్గ వాగు మీదుగా జగదాంబ సెంటర్ చేరుకుంది. కార్యకర్తలు పెద్ద ఎత్తున ఐ ఎన్ టి సి జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు లింగాల జనార్ధన్ ఎండి మహమ్మద్ గోచకాల సత్యనారాయణ కళ్లెం కోటిరెడ్డి కొల్లూరు చిన్న బాబురావు ఇమామ్ మహబూబ్ మహబూబ్ , బోలా,తదితరులు పాల్గొన్నారు



# క్రీడాకారులకు ప్రత్యేకమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

-గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహణకు సర్వం సిద్ధం ...
-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్...



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాలుగు ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన బాల,బాలికలకు జోనల్ లెవెల్లో ఎంపిక చేయబడిన క్రీడాకారుల ఆటల పోటీలను విజయవంతం అయ్యేలాగా నిర్వహిం చాలని, అలాగే ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం తన ఛాంబర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏటీడీవోలతో జనవరి 4వ తేదీ నుండి 6 వరకు కిన్నెరసాని క్రీడా పాఠశాలలో జరుగు రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలకు ఏర్పాట్లపై సంబంధించిన ప్రత్యేక సమావేశమును ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐటీడీఏ పరిధిలోగల గిరిజన బాలబాలికలకు జోనల్ లెవెల్లో జరిగే క్రీడలలో పాల్గొనే 2000 మంది క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వారికి మంచి పుష్టికరమైన భోజనంతో పాటు వసతి కల్పించాలని, అలాగే క్రీడాకారులు ఏఏ క్రీడలలో పాల్గొంటారో వాటికి సంబంధించిన క్రీడా స్థలాలు వారికి అనుకూలంగా సిద్ధం చేయాలని, సంబంధించిన క్రీడల అధికారి క్రీడాస్థలాలు ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ దృష్టికి తీసుకొని వెళ్లి మరమ్మత్తులు చేయించుకోవాలని క్రీడాకారులకు అనువుగా ఉండే క్రీడా స్థలాలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల దృష్టిలో పెట్టుకొని సౌకర్యాలు కల్పించాలని, అందుకు సంబంధిత ఏటీడీవోలు, కమిటీ మెంబర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్రీడలలో పాల్గొను బాల బాలికల తో పాటు వారి వెంట వచ్చే లైజన్ ఆఫీసర్లు, కోచ్ లు, పి డీలు, పీఈటీలకు ఉండడానికి సరిపడా సౌకర్యాలు కల్పించాలని, చలికాలం నడుస్తున్నందున ప్రతి ఒక్కరికి రగ్గులు ,జంఖానాలు, క్రీడలలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన మెనూ ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినితోపాటు సంబంధిత పిడీలు పి ఈ టి లు ఏర్పాట్లు ప్రత్యేకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏ సి ఎం ఓ రమణయ్య, బి.గోపాలరావు క్రీడల అధికారి, ఏటీడీవోలు నర్సింగరావు, చంద్రమోహన్, జహీరుద్దీన్, రూపా దేవి, ఏఎస్ఓ వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, నెహ్రు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జనవరి 6 వ తేదీ వరకు గ్రామ సభలు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న నిర్ణయం మేరకు నేటి నుండి నియోజకవర్గాలలో అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజల సమస్యలు పరిష్కారానికై జనవరి 6వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తారని, గ్రామాల్లోకి వచ్చిన అధికారులకు ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు అందజేసు కోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికిళ్ల తిరుపతి రావు అన్నారు. ప్రజా పాలన, అభయ హ స్తం గ్యారెంటీ పథకాలను ప్రభుత్వ నుండి ప్రజలకు అందే దిశగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమీప్టంగా కృషి చేయాలని అరికెళ్ల తిరుపతి రావు కొంజేట్టి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు.గ్రామ సభల్లో ప్రజా పాలన అభయహ స్తం ఆరు గ్యారెంటీ పథకాల ప్రభుత్వ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మహిళా నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలకు కావలసిన అవసరాలను ప్రభుత్వం ద్వారా రాబట్టుకొనుటకై పార్టీ క్యాడర్ అంతవరి వార్డులో వారు నిరుపేదలకు ప్రభుత్వ ప్రవేశ పెట్టిన పథకాలు అందేలాగ, అలాగనే అప్లికేషన్లను పార్టీ క్యాడర్ అంతా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలు ఇప్పించే కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సలహాలు సూచనల మేరకు పనిచేయాలని వారు సూచించారు.

# ప్రజా పాలన దరఖాస్తుకు ధృవపత్రాలు అవసరం లేదు

– మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న 5 గ్యారంటీలకు దరఖాస్తు చేయడానికి ఆదాయ, కుల, నివాస, ధ్రువీకరణ పత్రాలు, సమర్పించాల్సిన అవసరం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబరుతో అధికారులు ఇస్తున్న ప్రజా పాలన దరఖాస్తును పూర్తి చేసి అధికారులకు అందిస్తే సరిపోతుందని పేర్కొన్నారు.

## గుండాలలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలో హరిహరసుతుడు అయప్ప మహా పడిపూజ కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ పడిపూజ ను స్వర్గీయ మానాల భద్రయ్య– శాంతమ్మల జ్ఞాపకార్థం మానాల వెంకన్న–ప్రమీలరాణి, మానాల ప్రణీత్, యశస్విని, తాటిపల్లి నాగసుధ –నరసింహారావు దంపతుల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో వీధుల వెంట అయ్యప్పలు వివిధ రకాల వేషధారణలతో నగర సంకీర్తన చేశారు.డోలు చప్పులతో నృత్యాలు చేశారు. వేద పండితులు కేతముక్కల పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పడిపూజ, అయ్యప్ప అభిషేకం నిర్వహించారు. కోడాద భాస్కర్ గురుస్వామి బృంధంచే నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక పూజల నడుమ పదునెట్టాంబడి వెలిగించారు. మండల కేంద్రంతోపాటు చుట్టుపక్క గ్రామాల నుంచి అయ్యప్పలు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్ సతీష్, శ్రావణ్, అయ్యప్ప స్వాములు వై.రవి,జి.నాగరాజు, వై. సురేష్ ,టి సురేష్, ఎం. ఉపేందర్, శ్రీను, జి.లక్ష్మి నారాయణ,వి. నరేష్, వై. యాకయ్య, జి.యాకరాజు,సతీష్, శ్యాం, నవీన్, మహేష్, ఏ.శ్రీను, సుజీత్, సదా, ఉదయ్, లక్ష్మణ్, సుధాకర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుండాల నుండి మేడారం బస్సు ప్రారంభం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – గుండాల మండల కేంద్రం నుండి మేడారం వెళు ళ్లటకు భక్తుల సౌకర్యార్థం వరంగల్ డిపోకు చెందిన బస్సుని బుధవారం గుండాల సీఐ రవీందర్, మండల పరిషత్ అధ్యక్షులు ముక్తి సత్యం, జడ్పిటిసి వాగబోయిన రామక్క లు ప్రారంభించారు. ఈ బస్సు పసర లో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు బయలుదేరిన బస్సు గుండాల వచ్చి గుండాల నుండి ఉదయం 11 గంటలకు మేడారం బయలుదేరుతుందని ఆర్టీసీ వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముక్తి సత్యం, సిఐ రవీందర్ మాట్లాడుతూ మేడారం భక్తులతో పాటు సాధారణ ప్రయాణికులకు మేడారం బస్సు సౌకర్యంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయనపల్లి ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ముత్తాపురం సర్పంచ్ పూనెం సమ్మయ్య, రోళ్లగడ్డ సర్పంచ్ అజ్మీర మోహన్, రోళ్లగడ్డ ఎంపీటీసీ రాజేశ్వరి, దొంగతోగు, సాయినపల్లి దామరతోగు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు గుండాల సీఐ రవీందర్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– నేటి నుండి జనవరి ఆరో తారీకు వరకు నిర్వహించే ప్రజా పాలనా సభలలో చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని గుండాల సీఐ రవీందర్ హెచ్చరించారు. ప్రజా పాలన సభల విజయవంతంకై బుధవారం గుండాల పోలీస్ స్టేషన్లో ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాలలో షెడ్యూల్ ప్రకారంగా ప్రజా పాలన సభలు నిర్వహిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ సభలు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మరల రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారని స్త్రీ పురుషులకు వేరు వేరు క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని క్యూ లైన్ లను పాటించి అధికారులకు సహకరించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అనేది బాధితులకు మాత్రమేనని నేరస్తులకు కాదని అవాంతరాలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకోండి

ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ ప్రభాకర్ , మాజీ పిఏసిఎస్ మండల అధ్యక్షులు కరుటూరి కృష్ణ పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియ గాంధీ ప్రజల కష్టాలను తీర్చడానికి ఆరు గ్యారెంటీ పథకాలతో జరగబోయే గ్రామ సభకు అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండల అధికారులకు సంప్రదింపులు చెయ్యడం జరిగిందని తెలిపారు. పంచాయతి పరిధిలో టెంట్ వాటర్ సౌకర్యం చేయాలన్నారు. నేడు ముత్యాలంపాడు, రామచంద్రపురం, వి కే రామవరం, గుట్టగూడెం పంచాయతిలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సురభి రాజేష్, సాదం శ్రీనివాస్,కొర్రి శివ, గాడి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన' కార్యక్రమానికి సంసిద్ధం

-28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ..
-ప్రజలకు ఇబ్బంది కలక్కుండా చూడాలి..
-టీం లీడర్లు తహాశీల్దార్- ఎంపీడీవో..





అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజాపాలన ను అధికారులు సంసిద్ధంగా ఉండి విజయవంతం చేయాలని టీం లీడర్లు తహాశీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్- ఎంపీడీవో అన్నపూర్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యాప్తంగా ఉన్న పలు శాఖల అధికారులతో టీం లీడర్లు ప్రజా పాలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారం ఉన్న గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రెండు టీములు గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించాలని, పంచాయతీ కార్యాలయాలకు దూరంగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన గ్రామసభ ఏర్పాటు చేయాలన్నారు. మండల వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాలు 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించాలని, డిసెంబర్ 31 జనవరి 1 తేదీన ప్రజాపాలన కార్యక్రమం ఉండదన్నారు. గ్రామ సభల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు,. ప్రజా పాలన కార్యక్రమంలో ఎటువంటి దళారీ వ్యవస్థ ఉండదని ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న ప్రజాపాలన కు విచ్చేసిన అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలకు ఒకే దరఖాస్తు లో స్వీకరిస్తున్నామని, అధికారులే ప్రతి ఇంటికి వచ్చి ప్రజా పాలన దరఖాస్తులు అందజేస్తారన్నారు. మండల ప్రజలు ప్రజా పాలన కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్



రహమాన్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామసభల్లో మద్యం సేవించి అల్లర్లు, గొడవలు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, జెడ్పీటీసీ భారత లాలమ్మ, వివిధ విభాగాలు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - ఈనెల 28వ తేది నుండి జనవరి 6వ తేదీ వరకు జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమం పర్యవేక్షణకు నియోజక, మండల ప్రత్యేక అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలోని 23 మండలాల పరిధిలోని 481 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాలిటీలల్లో ప్రజా పాలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడానికి నియోజక వర్గం, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఐదుగురు ప్రత్యేక అధికారులు అలాగే 23 మండలాలకు 23 మంది జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ చెప్పారు.

## ఎన్నికల ఖర్చుల రికార్డులను అందజేయాలి

- ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి వెంకటేశ్వర్లు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రికార్డులను డిసెంబర్ 29వ తేదీన జిల్లా ఎన్నికల అధికారి, వ్యయ పరిశీలకులు నిర్వహించే అకౌంట్స్ రీ కన్సులేషన్ మీటింగ్ లో అందచేయాలని జిల్లా సహకార అధికారి, ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఎన్నికల వ్యయ నివేదికలు సమర్పణపై ఎన్నికల అకౌంట్స్ రి కన్సలేషన్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 29వ తేదీన ఎన్నికల వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్ లో నిర్వహించే రి కన్సలేషన్ సమావేశానికి హాజరై అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రికార్డులను అందచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో సహాయ వ్యయ పరిశీలకులు వేల్పుల శ్రీనివాస్, దాసరి మహేష్ కుమార్, సి హెచ్ కోటయ్య, అంచ నాగరాజు, కే.శంకరాచారి, పోటీ చేసిన అభ్యర్థులు పోడియం బాలరాజు, కారం పుల్లయ్య, అభ్యర్థుల ఏజంట్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..

-ఆదేశిస్తే ఎంపీ బరిలో ఉంటా..

-అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని హరిహర క్షేత్రాలు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయాలని బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని మల్లు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ మేనేజర్ పివి రమణ ఘన స్వాగతం పలికి దర్శనానంతరం స్వామి వారి పట్టు వస్త్రాలను అందజేశారు. అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శివాలయ ప్రాంగణంలో కార్యకర్తల ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ ఆదేశిస్తే ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉంటానని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు 1400 కిలోమీటర్లు బట్టి విక్రమార్క చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నాడని, ప్రజా మనిషి బట్టి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల్లో అమలు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించడంలో భాగంగా ఈనెల 28వ తేదీ నుండి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని, ఖమ్మం పార్లమెంట్ నుండి పోటీ చేసే అవకాశం వచ్చి గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె ఖమ్మం పార్లమెంట్ బరిలో ఉంటానని తెలపడంతో అక్కడున్న నాయకులు కార్యకర్తలు జేజేలు నినాదాలతో ఆనంద ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, సర్పంచ్ బోడా పద్మ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, బాణావత్ భీముడు, చల్లా పుల్లయ్య, యాదాల వెంకటేశ్వర్లు, నేరెళ్ల లాలయ్య, దుబ్బాకల రాము, పలు మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన సభను సద్వినియోగం చేసుకోవాలి

-విప్లవాత్మక ఘటనలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

-డి.ఎస్.పి ఎన్ వి రమణ మూర్తి



ఆళ్ళపల్లి, సూర్య(మేజర్న్యూస్) - ప్రజా పాలన సభను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్విరమణ మూర్తి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పోలీస్ ఠానాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రమణమూర్తి మాట్లాడుతూ ప్రజాభివృద్ధి కోసం చేస్తున్న గ్రామ సభలకు విఘాతం కల్పించేవిదంగా విప్లవాత్మక ఘటనకు పాలు పడితే చర్యలు తప్పుని అన్నారు. అలాగేప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గురువారం ప్రజాపాలన సభను ఏర్పాటు చేయనుందని కనుక ప్రతి ఒక్కరూ ఈ సభలను వినియోగించుకోవాలన్నారు. అక్రమంగా గుడుంబా, స్థావరాలపై పోలీసునిగా పటిష్టంగా ఉందని అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అనుమానాస్పదంగా ఎవరు తారసపడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, స్థానిక ఎస్సై రతీష్ కుమార్, పోలీస్ సిబ్బంది కృష్ణమూర్తి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీనివాస్ మాతృమూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన కోరం, దమ్మాలపాటి

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - పట్టణపరిధిలోని కొత్త బస్టాండ్లో క్లినిక్ నడిపిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు డాక్టర్ శ్రీనివాస్ స్వగృహానికి వెళ్లి మాతృమూర్తి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్, కుమ్మరి రవీందర్,ఇల్లందు మున్సిపల్ కోర్ట్ ఏజీపీ న్యాయవాది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మనసున్న మహారాజు తండ్రి బాటలో తనయుడు తుమ్మల యుగంధర్



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): నగరం ఏదైనా ప్రజా సమస్య తన దృష్టికి వెళితే తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తున్న తుమ్మల యుగంధర్ ఖమ్మం పట్టణ 39 వ డివిజన్ బోనకల్ క్రాస్ రోడ్ ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్ లో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన నాణ్యత లోపంతో వర్షపు నీరు మురికి నీరు నిత్యం రోడ్డుపై చేరడంతో గుంటలు పడి ఆ ప్రాంత వాసులకు ప్రయాణికులకు అనేక ఇబ్బందులు తలెత్తడంతో స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి కార్పొరేషన్ అధికారులతో మాట్లాడడంతో అధికారులు తక్షణమే పనులు ప్రారంభించినారు దీంతో గత కొన్నేడ్లుగా గత ప్రభుత్వ పాలకులకు ఎన్నోమార్లు ఈ సమస్య వివరించిన కనీసం పట్టించుకోలేదని కానీ ఈ విషయాన్ని యుగంధర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి పనులు ప్రారంభించినందుకు గొప్ప మనసున్న మహారాజు అని తండ్రి బాటలో తనయుడు నడుస్తున్నాడని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజా పాలన - ప్రజల వద్దకే ప్రభుత్వం

**పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలి**

**ఆరు గ్యారెంటీల అమలు బాధ్యత అధికారులదే**

**ప్రజా పాలన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మట్ట రాగమయి**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ప్రజల వద్దకే ప్రభుత్వమని రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డి. శ్రీనివాస్ అధ్యక్షతన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజా పాలన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే






సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలోని రెండు పథకాలు అమలు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం, పేద ప్రజలకు వైద్య నిమిత్తం రూ.10 లక్షలు అభయ హస్తం పథకం అమలు చేసిందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలకు 28వ తేదీ నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో, వార్డులలో100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దరఖాస్తుదారులు కౌంటర్ వద్దే దరఖాస్తు నింపి ఆధార్ కార్డు, రేషన్ కార్డు మాత్రమే జత చేసి ఇవ్వాలని సూచించారు.ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అర్హులైన వారికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. దరఖాస్తుదారులకు అసౌకర్యం కలగకుండా తాగునీటి వసతి,టార్గెట్ల సౌకర్యం కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలను అమలు చేసి ప్రభుత్వానికి సహకరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. మిగిలిన వారు అదే రేపు పడకుండా సంబంధిత అధికారులు వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారి గా ఎంపీడీవో కార్యాలయంలోకి మంచి కార్యక్రమంతో శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా గత స్మృతులు గుర్తు చేసుకుంటూ గతంలో మెడికల్ ఆఫీసర్గా మీ మధ్యలో కూర్చున్నానని నేడు మీ ముందు ఎమ్మెల్యేగా ఉన్నానని అందుకు మీ ఆశీస్సులే కారణమని అందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే మట్ట రాగమయి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, చీకటి రామారావు, బొర్రా కోటేశ్వరావు, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, పొట్లపల్లి వెంకటేశ్వరావు, పంది వెంకటేశ్వరావు, ఈడ కమలాకర్, మాలోతు రాధాకృష్ణ, షేక్ కరిముల్లా, కాకా వెంకటేశ్వర్లు, భానోత్ బీమా, మేకతోట్టి కాంతయ్య, గూడూరు మాధవరెడ్డి, పిల్లి నవజీవన్, గద్దె శ్రీను, కర్రి కమలాకర్, గోదా చెన్నారావు, మామిళ్ళ సత్యనారాయణ, మల్లెల రాజా, కావిటి శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పత్తికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

### 20 క్వింటాళ్లు దగ్ధం...

### రూ. 1.20 లక్షల పంట నష్టం





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రైతు ఇంట్లో నిల్వ ఉంచిన పత్తికి నిప్పంటించారు. 20 క్వింటాళ్ల పత్తి పూర్తిగా దగ్ధమైంది. దాదాపు రూ, 1.20లక్షల పంట నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన ఏసుపోగు వెంకటేశ్వర్లు 20 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగు చేశాడు. తీసిన 60 క్వింటాళ్ల పత్తిని గ్రామంలో అద్దెకి తీసుకున్న ఇంట్లో నిల్వ ఉంచాడు. ఈ క్రమంలో ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి నుంచి దట్టమైన పొగలు వస్తుండటంతో రైతు వెళ్లి చూడగా సుమారు 20 క్వింటాళ్ల పత్తి కాలి బూడిదైంది. కొందరి సహాయంతో నీళ్లు చల్లి మంటలను ఆర్పివేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సంఘటనా స్థలాన్ని మధిర సీఐ వసంత్ కుమార్, ఎస్ఐ సాయి కుమార్ లు పరిశీలించారు. మూడు రోజుల క్రితం తమ గ్రామంలో కొంతమంది తన పత్తిని దగ్ధం చేయాలని మాట్లాడుకున్న ఆడియో తనకు లభించిందని ఇట్టి వివరాలను పోలీసులకు అందించానని బాదితరైతు తెలిపాడు.

## లింగగూడెంలో మల్లు నందిని పర్యటన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లు పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలంలోని లింగగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలు కార్యచరణ పై అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పథకాలను ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు చేరి ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, నల్లమోతు సునీల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన గ్రామసభలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

## -కాంగ్రెస్ హామీ ఇచ్చింది....అమలు చేస్తుంది, -కాంగ్రెస్ డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు



**నేలకొండపల్లి సూర్య మెజర్ న్యూస్**

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవర్చేందుకు నేటి నుంచి శ్రీకారం చుట్టిందని ఆ పార్టీ పాలేరు డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సూర్య ప్రతినిధి వడ్లమూడి వెంకటేశ్వర్లు తో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ మాటా మీద నిలబడే పార్టీ అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు .పేదలకు ఇళ్లు నిర్మాణం ఇస్తామని బీఆర్ఎస్ మోసం చేసిందని అన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం రాగా కొద్ది రోజులు కాలంలోనే ఆరు గ్యారెంటీ పథకాలకు శ్రీకా రం చేపడుతుందని అన్నారు. ఈరోజు నుం చి జరిగే ప్రజా పాలన గ్రామసభలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని కోరారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## -ఏఎస్సై కోడేత్రాచు




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రహదారి ప్రమాదాల నివారణ కు ప్రతీ ఒక్కరూ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని నేలకొండపల్లి ఏఎస్సై కోడేత్రాచు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం వివిధ అంశాల పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వాహనదారులు కెపాసిటికి మించి ప్రయాణాలు చేయటంతో పాటు, రూల్స్ బ్రేక్ చేస్తున్నారని అన్నారు.చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా చూడాలని అన్నారు.బాల్య వివాహాల పట్ల పల్లెల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు.యువత సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.గంజాయి, మాద్వక ద్రవ్యాలు, గుడుంబా ఇతరతా తయారీ,అమ్మకాల పై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నారం సర్పంచ్ మస్తాన్ నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీవో





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:)**

మండలంలో నేటి నుంచి జరగబోయే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమం పై సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 గ్రామపంచాయతీలకు టీం లీడర్ గా తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, మరో 13 గ్రామపంచాయతీలకు టీం లీడర్ గా ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ వ్యవహరించనున్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ఒకే ఫారంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎండిఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, జడ్పిటిసి బాదావత్ బుజ్జి,తాసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు,స్పెషల్ అధికారి సంజయ్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కందిబండ బాలమురళీకృష్ణ జ్ఞాపకార్థం

## -ఆర్థిక సహాయం అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

వైరా మండలం కేజీ సిరిపురం లో దివంగత నేత కందిబండ బాల మురళీకృష్ణ సతీమణి శైలజ రాణి కుమారులు రాజేష్ రాకేష్ గార్లు సిరిపురం జెడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్లో10 వ తరగతి లో2022. 2023 లో ఉత్తీర్ణత సాధించిన ఫస్ట్ ర్యాంక్ వాకదాని రాణి కి10000 రూ. సెకండ్ ర్యాంక్ యంగల నాగేశ్వరికి 5000 రూ తాడ్ ర్యాంక్ తడకమల్ల మనోహర్ కి 2500 రూ వెంకటనారాయణకి 2500/-రూపాయలు అందజేసినారు1992 లో రెండు ఎకరాల భూమి ఇచ్చి ఉన్నత పాఠశాలకు కృషి చేసినారు విద్యార్థులందరికీ పులిహోర.లడ్డు .పెన్నులు .అందజేసినారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ముజీబ్ ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ మట్టూరి సత్య ప్రసన్నాంబ మాజీ సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగపూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ

## - వేడుకలను పరిశీలిస్తున్న ఎం.డి ముస్తఫా



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 28 సందర్భంగా నేడు నాగపూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.డి ముస్తఫా పరిశీలించారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



**వైరాసూర్యమేజర్ న్యూస్::**

వైరా మండల పరిధి వైరా ఎస్ ఎస్ ఫ్యామిలీ రెస్టారెంట్ సమీపంలో లారీ ఢీకొని పల్సర్ పై వెళుతున్న వ్యక్తి మృతి వైరా పోలీసులు అందించిన సమా చారం ప్రకారం రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెం కు చెందిన ముత్యాల హనుమంతరావు 35 సంవత్సరాలు పల్సర్ వాహనం పై తల్లాడ వైపునుండి వెంకటాయపాలెం వెళుతూ తల్లాడ వైపు నుండి ఖమ్మం వైపు వెళుతున్న లారీని క్రాస్ చేయబోయి వెనుక చక్రం కిందపడి మృతి చెందినాడు. మృతునికి ఒక బాబు. వైరా ఎస్సై మెడ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకైఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా పాలన నిర్వాహణకు సిబ్బందిని సిద్ధం చేస్తున్న అధికారులు





**వైరాసూర్యమేజర్ న్యూస్::**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజా పాలన ఈ నెల 28న ప్రారంభం కానున్నది. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రతి కుటుంబానికి దరఖాస్తు ఫారం ముందుగానే అందించాలని, అందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆ పరిది లో ఉండే సిబ్బంది ద్వారా దరఖాస్తు ఫారాలు అందించాలని,ఏ ఒక్కరి నుండి పిర్యాదు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ స్థాయి సిబ్బంది కి శిక్షణ ఇచ్చారు.కార్యక్రమం లో తాసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి మండల నోడల్ అధికారి కస్తాల సత్యానా రాయణ, మండల వ్యవసాయాధికారి ఎస్ పవన్ కుమార్ , మండల పచాయతి అధికారి ఎస్ పవన్ కుమార్, ఎం ఈ ఓ కె వెంకటేశ్వర్లు,డాక్టర్ ఉదయశ్రీ,, డి పి ఎం, ఏ ఈ ఓ లు. పాల్గొన్నారు.


# ప్రకటన

వేంసూరు నుండి చౌడవరం వచ్చు దారిలో T3254615 నెంబర్ గల పాసుపోర్టు పోయింది. దయచేసి ఎవరికి ఐన దొరికినచొ క్రింది నెంబర్ లో సంప్రదిన్చావలెను

K. సుమన్ బాబు

9809843999

# “అభయహస్తం” పై ప్రజలకు ఉన్న భయాందోళనలు నివృత్తి చేయాలి

## -గ్రామ, వార్డు సభలు ద్వారా దరఖాస్తులు స్వీకరణ అభినందనీయం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు

వైరాసూర్యమేజర్ న్యూస్ః-

అభయహస్తం దరఖాస్తులు స్వీకరణ గ్రామ, వార్డు సభలు ద్వారా స్వీకరణ అభినందనీయం కానీ ప్రజల్లో ఉన్న భయాందోళనలు నివృత్తి చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.బుధవారం వైరా మండలం పాలడుగు గ్రామ సిపిఎం శాఖ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడం లో భాగం గా గ్రామసభలు, మున్సిపాలిటీ పరిధిలో వార్డు సభలు నిర్వహించి ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరణ ను సిపిఎం స్వాగితిస్తుంది అని అన్నారు,అదే క్రమం లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు కీలకమైన ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిన విషయం పునః ఆలోచన చేయాలని కోరారు, కొందరికి ఆధార్ , రేషన్ కార్డులు లేవని , మరికొందరు ఆధార్ అడ్రస్, నివాస ప్రాంతం వేరు వేరు గా ఉంటే ఎక్కడ దరఖాస్తు చేయాలో అర్థం కాక భయాందోళనలు ఉన్నారు అని, రైతులు భూములు వేరు వేరు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్నాయి అని, మహిళలు కు తమ పుట్టింటి వారు ఇచ్చిన భూములు ఒక్క గ్రామం లో ఉంటే మరో గ్రామం లో ఆధార్ కార్డు రేషన్ కార్డులు ఉన్నాయి అని రైతు భరోసా కి ప్రత్యేక దరఖాస్తులు స్వీకరణ కాకుండా గత ప్రభుత్వం రైతు బంధు మంజూరు



చేసిన విధంగానే రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు, రేషన్ కార్డులు మంజూరు వెంటనే చేయాలని కోరారు,స్వంత స్థలం ఉన్న దగ్గర ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు చేయాలా లేక ఆధార్ అడ్రస్ స్పష్టతా ఇవ్వాలని, కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి గృహ జ్యోతి దరఖాస్తు చేయాలా లేక స్వంత ఇల్లు ఉన్నవారే చేయాలా మొదలగు అంశాలపై ప్రజల్లో ఉన్న గందరగోళం తొలిగించి అర్హత కలిగిన వారందరికీ అభయహస్తం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో మండల సిపిఎం సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాజ్జోజ్ రమణ, శాఖ కార్యదర్శి ఎస్ కె మజీద్, మండల కమిటీ సభ్యులు ఎస్ కె సైదాబీ, అబ్దుల్ రెహమాన్, రహైనా, మజీద్ బీ, మౌలాలి, బొల్లం రామయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన

## -అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలి

## -తెలుగుదేశం పార్టీ నాయకుల సలహాలు వినియోగించుకోవాలి

## -వద్దెం విజయ్ ఖమ్మం తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

డిసెంబర్ 27 ఖమ్మం నగరం మన తెలంగాణ ప్రభుత్వం లోని అన్ని వర్గాల ప్రజలు నిర్ణయం మేరకు ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి క్యాబినెట్ లో ఉన్న మంత్రులకు ముఖ్యంగా మన ఖమ్మం జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ఖమ్మం తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు మీకు ప్రత్యేకమైన మా విన్నపం నేటి నుంచి జరగబోయే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి మండల స్థాయి, నగర స్థాయిలో జరుపుటకు నిర్ణయించారు గనుక ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని ఈ ప్రజా అభిప్రాయ సేకరణలో మమ్మల్ని కూడా భాగస్వామ్యలని చేయగలరని



విన్నపం అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది ఈ కార్యక్రమంలో అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులు ఓపికతో అందరి సమస్యలు విని ఆచరణలో పెడితేనే వారికి సరైన న్యాయం జరుగుతుంది ప్రజలకు మంచి జరిగే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుంది అన్న ఎన్టీఆర్ ఆశ కూడా బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి అని తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది కనుక మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని వారికున్న సమస్యలను వారికి కావాల్సిన పనిని మన తెలుగు దేశం పార్టీ నాయకులను సంప్రదించి వారి సేవ లను ఉపయోగించుకోగలరని వద్దెం విజయ్ ఖమ్మం తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పిలుపునిచ్చారు.

# నేడు అభయ హస్తం 6 గ్యారెంటీ కార్డులకు శ్రీకారం

## -ప్రతి పల్లెలో ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం ఆరు గ్యారెంటీలకు శ్రీకారం నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు,కోరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి వెల్లడించారు.నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో డిసెంబర్ 28వ తారీకు 2023 నుండి జనవరి ఆరో తారీకు 2024 వరకు ప్రజల నుండి దరఖాస్తుల సేకరణ మహాలక్ష్మి,రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,గృహ జ్యోతి,చేయూత,యువ వికాసం పథకాల లబ్ది



కొరకు ఈ ప్రజా పాలన కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోగలరని కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు రేగూరి వాసవి వెల్లడించారు. జడ్పిటిసి,ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు మెంబర్స్,ప్రజాప్రతినిధులు పాలకులుగా కాకుండా సేవకులుగా పనిచేయాలి అధికారులకు ప్రజలకు అవగాహన ఏర్పరచాలి సమన్వయంతో ఓపికతో ఈ కార్యక్రమాన్నిప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్ల డించారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

# నేటి నుంచి ప్రారంభమయ్యే ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో)

ఆరు గ్యారంటీల అమలు దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తులు నేటి సాయంత్రం (బుధవారం) ప్రజలకు అందుతాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ఒకే ఫారం లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన అన్నారు. గురువారం నుండి ప్రారంభం అయ్యే ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ/వార్డు సభలు ఉ. 8.00 గంటల నుండి మ. 12.00 గంటలు, తిరిగి మ. 12.00 గంటల నుండి సా. 6.00 గంటల వరకు జనవరి 6 వరకు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ విషయమై ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇస్తామని, దరఖాస్తులు పూరించి, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో గ్రామ/వార్డు సభలలో సమర్పణకు ప్రజలు సిద్ధంగా వుండాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ప్రజల చెంతకే పాలనా లక్ష్యంగా గ్రామసభల నిర్వహణ

## -ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి, -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చెంతకు పాలన లక్ష్యంగా, 6 గ్యారంటీల అమలుకు ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి, ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 06 తేదీ వరకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించి, 6 గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తు స్వీకరించనున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తులు 27 సాయంత్రానికే ప్రజలకు అందేలా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. 28వ తేదీన జిల్లాలోని 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 115 ప్రదేశాలలో ప్రజాపాలన సభలు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. పూరించిన దరఖాస్తులు ప్రజాపాలన సభలలో అధికారులకు అందజేయాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన సభలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు, నీడకు షామియానా, త్రాగునీరు, మౌళిక సదుపాయాలతో పాటు ప్రతి కేంద్రం వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆరు గ్యారెంటీ లపై అవగాహన సదస్సు



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

కామేపల్లి మండలంలో ప్రజా పాలన అవగాహన సదస్సు కార్యక్రమం లో మాట్లాడుతున్న గౌరవ ఎంపీడీవో గారు, అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశాన్ని ఆర్ గ్యారెంటీ ల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, దరఖాస్తుదారుని యొక్క ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్ ను స్వీకరించే విధానాన్ని దిశా నిర్దేశం చేస్తూ గౌరవ ఎంపీడీవో గారు వివరించడం జరిగినది.. అట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గారు రవిబాబు గారు, తహసిల్దార్ సుధాకర్ గారు, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి గారు, ఎంపీపీ బానోతు సునీత గారు , ఏపిఎం, సురేంద్రబాబు, సీసీలు, ఈజీఎస్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలనపై అధికారులకు అవగాహన

## నేటి నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు చేయండి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోవు ఆరు గ్యారంటీ పథకాలు అమలులో బాగంగ ప్రజల నుండి నేటి నుండి జనవరి 6వరకు ప్రజ్ పాలనలో బాగంగ దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి.టి.సుమ,ఎంపీడీఓ కె.మహాలక్ష్మి తెలిపారు.ప్రజా పాలన పై అధికారులకు అవగాహన కార్యమాన్ని బుధవారం మండల పరిష్యత్ కార్యలయంలో ఎంపీడీఓ కె. మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుమ పాల్గొని మాట్లాడుతూ...ప్రజా పాలన దరఖాస్తులను పూర్తి వివరాలతో పిల్ చేయాలని, రాజకీయాలకు తావులేకుండా ప్రజాప్రతినిధులకు తెలియచేసి ఉచితంగా చేయాల్సిన పనికి దరఖాస్తు లబ్ధిదారుల నుండి ఎటువంటి రుసుములు( పైసలు) తీసుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎచ్చరించారు.ఉచితంగా నిర్వహించే దరఖాస్తుల 100మందికి కౌంటర్ కోసం షామియని (టెంటు) ఏర్పాటు చేసి మర్యాదగా పలకరిస్తూ గ్రామదీపికలు,బుక్ కీపర్స్ ,అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతగా చేస్తూ జాగ్రత్తగా అభయహస్తం గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి,చేయూత పథకాలపై వివరాలను దరఖాస్తులో నింపాలని రేషన్ కార్డు,ఆధార్ వివరాలు పొందుపర్చలని కుటుంబం నుండి పెళ్లి జరిగి విడిపోయిన వారికి సొంతంగా దరఖాస్తులు చేసె విడిగా కృషి చేయాలని తెలిపారు.రెండు టీ%శీ% లుగా ఏర్పడి 4 గ్రామలచొప్పున ఉదయం 8గ%శీ% నుండి 12 వరకు తిరిగి 2గ%శీ%,,నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. తహాశీల్దార్, ఎంపీడీఓ ల పర్యవేక్షణలో నిర్వహించటం జరుగుతుందని ప్రజా పాలన కార్యక్రమనేది ప్రతి 4నెలలకొక సారి నిర్వహి%శీ%చటం జరుగుతుందన్నారు...ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ తఫజల్ హుస్సేన్,ఎంపిఓ ప్రభాకర్ రెడ్డి,ఎస్సై శంకర్ రావు పాల్గొన్నారు.

# అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తులను అందజేయాలి



## ఖమ్మం ఆర్డీవో గణేష్

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) : అభయహస్తం గ్యారంటీలకు సంబందించి గ్రామాల్లో అందరి ఇళ్లకు వెళ్లి అధికారులు దరఖాస్తులకు అందజేయాలని ఖమ్మం ఆర్డీవో గుంటుపల్లి గణేష్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజా పాలన సదస్సుల నిర్వహణకు ముందస్తుగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో అవ గాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దరఖాస్తు ఫారంలో ఐదు పథకాల వివరాలను పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఒకే ఇంటిలో వేర్వేరు కుటుంబాలు ఉంటే అందరి నుంచి ధరఖాస్తులు తీసుకుంటామన్నారు. వీటికి రేషన్, ఆధార్ కార్డులు, ఫోటో జత చేయాల్సి ఉంటుందని, రేషన్ కార్డు లేనప్పటికి దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. గ్రామ సభల అనంతరం దరఖాస్తులను తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు. మండల స్థాయిలో పథకాలకు అర్హుల తుది జాబితా వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు. తమకు దరఖాస్తులు రాలేదని ఏ ఒక్కరు ఫిర్యాదు చేయకుండా గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో అశోక్, జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 'ప్రజాపాలన' విజయవంతం చేయాలి

## ఈ నెల 28 నుంచి వచ్చే నెల ఆరు వరకు నిర్వహణ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో గణేష్






**మధిర :సూర్య (మేజర్ న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా ఆర్డీవో గణేష్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమం అమలుపై మండల కేంద్రంలోని మధిర మార్కెట్ యార్డ్ లోని రైతు వేదికలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకువెళ్లేందుకు పక్కా ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాని అధికారులకు సూచించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామసభ నిర్వహణపై దప్పు చాటింపు వేయాలని సూచించారు. దరఖాస్తుదారుడికి రసీదు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మధిర తాసిల్దార్ వెంకటేశ్వరరావు ఎంపీడీవో సిలార్ సాహెబ్ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఏవో శ్రీనివాసరావు మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి నుంచి జరిగే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** నేటి నుంచి జరిగే ప్రజాపాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ సూచించారు. మండల కేంద్రం లోని రైతు వేదిక లో బుధవారం ప్రజాపాలన పై ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభల ద్వారా పథకాలకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,ఎంపీపీ వజ్జా రమ్య,ఎంపీడీఓ కె.జమాలరెడ్డి,మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ,వివిధ పంచాయతీల సర్పంచ్ లు , ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో ఆర్ రమాదేవి...




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**తెలంగాణ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనలో భాగంగా ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి ఎంపీడీఓ రమాదేవి సూచించారు. మండల కేంద్రంలోని కూసుమంచి రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు మండలం లోని అన్ని పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందుకు గాను మండలం లో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీలత,తహశీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీఓ ,లను వేర్వేర్ గా మూడు టీమ్లు కు గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ రోజు రెండు పంచాయతీ లు చొప్పున ప్రతీ టీమ్ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అందుకు తగ్గట్టుగా గైడ్లైన్స్ అందినట్లు పేర్కొన్నారు.మేజర్ పంచాయతీ లలో దరఖాస్తులు స్వీకరణ కోసం అవసరమైతే ఎక్కువ గా కౌంటర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన గ్రామసభలను వినియోగించుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం టీం లీడర్లు గ్రామ సభలు నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ సభల గురించి విస్తృతంగా ప్రచారం చేయనున్నట్టు తెలిపారు.

# ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడప రాణి

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మరియు ఇతర మంత్రివర్గ సహచరుల చేతుల మీదుగా డిసెంబర్ 28న 'ప్రజాపాలన' కార్యక్రమం ప్రారంభం అవుతున్నదని డిసెంబర్ 28 నుండి 6 జనవరి0వరకు ప్రజల నుండి దరఖాస్తులను గ్రామ సభలో స్వీకరిస్తారన్నారు.
ఈ ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయాలని ఆమె ప్రజల కు విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచే దశలో ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సభల ద్వారా ప్రజల గృహలక్ష్మి , ఇందిరమ్మ ఇల్లు, ఇలా ఆరు పథకాలు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా అధికారులకు అందజేయాలన్నారు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.



# సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్క కలిసిన

## –జిల్లా ధరణి ఆపరేటర్లు (ఎఫ్ టి ఎస్ లు), –10 నెలలుగా అందని జీతాలు

## –పెండింగ్లో ధరణి ఆపరేటర్ల వేతనాలు, – నూతన ప్రభుత్వంపై ఆశలు



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాలలో పని చేస్తున్న ధరణి ఆపరేటర్లకు 10 నెలలు నుండి వేతనాలు చెల్లించడం లేదు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని నూతన ప్రభుత్వాన్ని కోరుతున్నారు. భూములకు సంబంధించిన క్రయ విక్రయాల కోసం ఆనాటి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు లేరు ప్రజలకు సులువుగా ఉంటుందనే ఉద్దేశంతో మండల తాసిల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం, భూ సంబంధిత సమస్యలపైన, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 713 మంది కంప్యూటర్ ఆపరేటర్లగా నియామకం జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో విధులు నిర్వహించేందురు సుమారు రాష్ట్ర చేపట్టారు. గత ఆరు సంవత్సరాలుగా పని చేస్తున్నా తక్కువ వేతనాలు చెల్లిస్తూ గొడ్డు చాకిరి చేయిస్తున్నారని అన్నారు. ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించక పోవడంతో కార్యాల యాల రాకపోకలకు రవాణా ఖర్చులు కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని వాపోయారు. ధరణి కంప్యూటర్ ఆపరేటర్లగా మహిళలు కూడా విధులు నిర్వహిస్తున్నందున వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు పరచాలని జీతాలను ప్రభుత్వ ఖజానా ద్వారా గానీ కలెక్టర్ గాని జీతాలు చెల్లించాలని కరించాలని నూతనంగా కోరారు. పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం పై గంపదాశతో ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. మంత్రి సీతక్కను ధరణి ఆపరేటర్లు కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టి పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. నూతన ప్రభుత్వం తమ సమస్యలపైన స్పందించి పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.

# కార్మికుల జీవితాలు మారాలంటే ఏ.ఐ.టీ.యూ.సి నీ గెలిపించండి

## – కొత్తగూడెం ఎం.ఎల్.ఏ కూనంనేని




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కార్మికుల జీవితాలు మారాలంటే ఏ.ఐ.టి.యూ.సిని గెలిపించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశి వరావు కార్మికులను కోరారు. బుధవారం జే.వి.ఆర్ ఓసిలో జరుగు తున్న ఎన్నికల సరళిని కూనంనేని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ ఏఐటీయూసీ ధ్యేయమని, సింగరేణిని ధ్వంసం చేసిన తొత్తు సంఘాలను ఓడించాలన్నారు. గత 82 సంవత్సరాలుగా గెలుపు ఓటమితో సంబంధం లేకుండా సింగరేణిని రక్షించడమే ధ్యేయంగా ఏఐటీయూసీ పనిచేస్తుందన్నారు. టిఆర్ఎస్ అనుబంధంగా ఉన్న టీబీజీకేఎస్ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత సింగరేణి సంస్థను ధ్వంసం చేసిందని రూ.60 వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడి కార్మికులకు కనీసం వేతనాలు ఇచ్చే స్థితిలో లేకుండా పోయిందని, బోనస్ లు, ఇంక్రిమెంట్లు, వేతనాలు సకాలంలో ఇచ్చే పరిస్థితి లేదని, వేల కోట్ల లాభాలు అర్జిస్తున్న సింగరేణి కంపెనీ జీతభత్యాల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ పరిస్థితి పోవాలంటే కార్మిక హక్కులు , చట్టాలు రావాలంటే కార్మికులకు మెరుగైనటువంటి జీవితం అందించాలన్నా, సింగరేణి ప్రైవేటీకరణ జరగకుండా చూడాలన్నా కేవలం ఏ.ఐ.టి. యూ.సి కి మాత్రమే సాధ్యమన్నారు. కాబట్టి కార్మిక వర్గం విజ్ఞతతో ఆలోచించి నక్షత్రం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, ఏఐటీ యు సీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ, రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ సెంట్రల్ కమిటీ సభ్యులు జివిఆర్ స్వామి, సిపిఐ సత్తుపల్లి మండల కార్యదర్శి యోబు, సిపిఐ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

# డిసెంబర్ 28 నుండి జరిగే ప్రజాపాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

## –డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ రాజ్యం కొరకు అవినీతికి, పైరవీలకు ఆస్కారం లేకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల అమలు కార్యక్రమం కొరకు ప్రభుత్వం ఈనెల 28 నుండి ప్రజాపాలన గ్రామసభలు ప్రతి గ్రామంలో, తండాలలో, కార్పొరేషన్ డివిజన్లో, మున్సిపాలిటీ వార్డులలో చేపట్టడం జరుగుతుందని, స్వయంగా అధికారులే వచ్చి ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుంటారని, కావున ప్రతి ఒక్కరూ 6 గ్యారం టీల పథకాల అమలు కోసం సభలను సద్వినియోగం చేసుకోవాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు పండితాపురం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరితో ప్రజలు విసిగి వేసారి పోయి, తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మి అఖండ విజయం కట్టబెట్టారని, ప్రజల ఆశలను కోరికలను వమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 20 రోజుల్లోనే 6 గ్యారంటీల పథకాల అమలు కొరకు శ్రీకారం చుట్టడం జరిగిందని, డిసెంబర్ 28వ తేదీనుండి జనవరి 6 తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి సాయ ంత్రం 6 గంటల వరకు స్వయంగా అది ,కారులే దరఖా స్తులు తీసుకొని, దరఖాస్తులకు రసీదులు కూడా ఇస్తారని, గత ప్రభుత్వం మాయమాటలతో, ఎన్నికల తరుణంలో మాత్రమే కల్లబొల్లి హామీలు ఇచ్చి, అధికారం వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని, అలాకాకుండా కాంగ్రెస్ పార్టీ హామీలను 100% అమలయ్యేలాగా చర్యలు తీసుకుంటుందని మల్లి బాబు యాదవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, రైతు సంఘం నాయకులు గుంటుపల్లి వెంకట్రావు, బానోతు శ్రీను, మేకల మహేష్ బాబు, పాల్గొన్నారు.

# పైనంపల్లి సోసైటీ ఉపాధ్యాక్షుడు పదవికి నోటిఫికేషన్ విడుదల

## –30న నామినేషన్, ఉపసంహారణ ఎన్నిక, ఫలితాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహ కార పరపతి సంఘం ఉపా ధ్యాక్షుడు పదవి కి బుధవారం ఎన్నికల అధికారి,సహకార అసిస్టెంట్ రిజిష్టార్ యం.శృతి నోటిఫికేషన్ విడుదల చేశారు.స్థానిక సోసైటీ కార్యాలయంలో నోటిఫికేషన్ ను విడుదల చేసి,నోటీస్ ను చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు కు అందించారు.అనంతరం సొసైటీ కార్యాలయంలో నోటీస్ బోర్డు పై అంటించారు.వ్యక్తిగత కారణాల వలన గతంలో ఉన్న సోసైటీ ఉపాధ్యాక్షుడు విజయభాస్కర్ రాజీనామా చేయటంతో ఎన్నిక అనివార్యమైంది.మొత్తం 12 మంది సోసైటీ డైరెక్టర్లు, చైర్మన్ తో పాటు 13 మందికి ఓటు హక్కు ను పొంది ఉన్నారు.ఈ నెల 30 వ తేది న నామినేషన్.అదే రోజు ఉపసంహారణ. ఎన్నిక,ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాగా గ్రామంలో సోసైటీ సభ్యులు గతంలో జరిగిన పొత్తు దర్శం ను పాటించి ఎన్నికల నుంచి తప్పుకుంటారా లేక పోటీలో ఉంటారా అనేది చర్చ నిమిషం గా మారింది. గ్రామంలో ఇది వర్గాల మధ్య పోటీపై రసవత్తరంగా చర్చ జరుగుతుంది.30 వరకు ఏం జరుగుతుందో వేచి చూడాల్సింది మరి...

# ఏదులాపురానికి "అయోధ్య"అక్షింతలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం ఎదులా పురం గ్రామంలోని శ్రీ అభయాం జనేయ స్వామి ఆలయానికి అయోధ్య నుంచి రామతీర్థ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలంబ్రాలు అందాయి. తొలుత ఏదులాపురం స్టేజి వద్ద నుంచి మహిళలు, భక్తులు , గ్రామ పెద్దలు డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు. వాటిని గ్రామ పెద్ద దండి సురేష్–రాజేశ్వరి దంపతులు వేద పండితుల మంత్రోత్సవాల నడుమ సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, వెంపటి సురేందర్ , ఓరుగంటి శేషగిరి , చెరుకుపల్లి భాస్కర్, వెన్నం భాస్కర్ ,ఘనపరపు వీరన్న, నాగయ్య, ఎం శంకర్ రెడ్డి, రమణ ,తేనే సాదేవ్, నారపాటి రవి, పోస్ట్ ఆఫీస్ రెడ్డి , అయ్యగారు అన్న వజ్జుల ప్రసాద్ శర్మ పాల్గొన్నారు

# జాతీయస్థాయి బ్యాడ్మింటన్‌కు త్రివేణి విద్యార్థి



**సూర్య మేజర్ న్యూస్**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో జరిగిన అండర్ 14 బాల బాలికల రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ముగిశాయి ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన అబ్బూరి వినయ్ జాతీయస్థాయిలో జరిగే పోటీలకు జిల్లా జట్టు నుంచి అబ్బూరి వినయ్ ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అబ్బూరి వినయ్ బచ్చు విశ్వతేజ తో కలిసి తృతీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ విజేతలను అభినందించారు. జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతి పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదికి పది గ్రేడులతో ఉత్తీర్ణత సాధించాలి

- ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లదే బాధ్యత
- ఈ- గ్రేడు ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- విద్యార్థులకు డైలీ స్లిప్ టెస్ట్, వారాని స్లిప్ టెస్ట్ తప్పనిసరి
- విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకమైన మెనూ అందించాలి
- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్





భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – గిరిజన పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పదికి పది ఉత్తీర్ణత సాధించేందుకు ఏటీడీవోలు, హెచ్‌ఎంలు, వార్డెన్లు నిరంతరం కృషి చేయాలని ఐటీడీఏ పీవో ప్రతి క్ జైన్ సూచించారు. బుధవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ఏటీడీవోలు, హెచ్‌ఎం, వార్డెన్‌లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పదవ తరగతి చదువు చున్న గిరిజన బాల, బాలికలపై అత్యుత్తమ శ్రద్ధ కనబరచాలని, అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించకపోతే సంబంధిత వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని 23 పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్‌ఎంలు, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు పిల్లలు 100% హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే సబ్జెక్ట్ టీచర్లు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని, రోజు హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని, నేటి నుండే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు వంద రోజుల ప్రణాళిక ప్రకారం డైలీ స్లిప్ టెస్ట్, వారం వీక్లీ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని, ఈ గ్రేడ్ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. హెచ్‌ఎం, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు అందరూ తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని, పాఠశాలలకు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్స్, కంప్యూటర్, సిసి కెమెరాలు, టీవీలు సక్రమంగా పనిచేయాలని, ప్రొజెక్టర్ పనితీరు విద్యార్థులకు ఏ విధంగా కంప్యూటర్ ద్వారా పాటలు బోధిస్తున్నది, వాటి వివరాలు పొందుపరచాలని అలాగే కంప్యూటర్ ప్రొజెక్టర్ డైలీ విద్యార్థులకు బోధించడానికి ప్రత్యేకంగా ఒక టీచర్ను నామినేట్ చేయాలని, అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు... పదో తరగతి లో స్లో లెర్నర్ విద్యార్థుల కొరకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ,సబ్జెక్ట్ టెక్స్ట బుక్స్ ఇప్పటికే సరఫరా చేసి ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థుల చేత వారికి అర్థమయ్యే రీతిలో చదివించాలని, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకొని ప్రత్యేకమైన మెనూ ప్రకారము పౌష్టికారమైన ఆహారం అదే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అందుకు వార్డెన్లు ప్రతిరోజు మెనూ సక్రమంగా అందుతున్నది లేనిది చూడాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మాత్రం 10/10 రిజల్ట్ వచ్చేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎమ్ఓ రమణయ్య, ఏటిడిఓ నర్సింగ్‌రావు, జిసిడిఓ అలివేలు మంగతాయారు, రమణమూర్తి, హెచ్‌ఎంలు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ప్రజా పాలనలో ప్రజలకు ఆరు గ్యారంటీలు అందే విధంగా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ ప్రారంభం పై బుధవారం ఇల్లందు నియోజకవర్గ స్థాయి అవగాహన కార్యక్రమం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ సబ్ కలెక్టర్ కాశయ్య, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ విజేత, ఇల్లందు ఎమ్మెల్యే కోరంకనకయ్య మాట్లాడుతూ మధ్యవర్తులను ఎవరిని నమ్మవద్దని, అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అధికారుల చేత అందబడతాయని తెలిపారు. అభయ హస్తం దరఖాస్తు సైతం అధికారులే ఇస్తారన్నారు. రేపటి నుంచి వచ్చే నెల ఆరు వరకు అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తు లు స్వీకరిస్తారని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బుధవారం నుండి మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 8 గంటలకు 1,19,20 వార్డులలో అభయ అస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినిగా పరుచుకొని లబ్ధి పొందాలని దమ్మాలపాటి కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, పట్టణ సీఐ టీ.కరుణాకర్, ఎస్ఐలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అవగాహన సదస్సు

**- హాజరైన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు**

**-విధి విధానాలు తెలియచేసిన సబ్ ఇన్స్పెక్టర్ టివిఆర్ సూరి**




చర్ల ,సూర్య (మేజర్ న్యూస్)– ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ సూరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచులకు ఉప సర్పంచ్లకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీలను అందజేసేందుకే ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాల పై దరఖాస్తులు స్వీకరించుతున్నది. కావున అర్హులైన అభ్యర్థులను గుర్తించడానికి మండల యంత్రాంగం రోజువారిగా ఆయా గ్రామాల్లో ఈ ఆరు గారెంటీ పథకాలపై సదస్సు నిర్వహించి ప్రజలందరి నుండి దరఖాస్తుల స్వీకరించాలన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమము కావున రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించాలన్నారు. కావున ప్రజలు, అధికారులు కు సహకరించాలని అయన కోరారు.

# ఈ నెల 28 నుండి ప్రజా పాలన గ్రామసభల్లో పాల్గొనండి

**-ఎంపీడీవో బాలరాజు.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమం 8 గంటలకు పంచాయతీలలో గ్రామసభలు ప్రారంభమవుతాయని ఇల్లందు ఎంపీడీవో డి బాలరాజు తెలిపారు. మొదటి రోజు గురువారం ఉదయం 8 గంటలకు మండలంలోని ధనియాలపాడు, మిట్టపల్లి, పోచారం తండా, పుబెల్లి, మొండితోగు, సీఎస్పీ బస్తి లలో ప్రజా పాలన ప్రారంభమవుతుందని అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ గ్రామపంచాయతీ లకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, సంబంధిత గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డుల సభ్యులు, ఎంపిటిసిలు, ఎంపీపీ, జడ్పిటిసిలు ప్రజా పాలన గ్రామసభల్లో హాజరు కావలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్డీఓ చిరంజీవి, సూపర్డెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సార్లక్క వాలీబాల్ టోర్నమెంట్

**– కరపత్రాలను విడుదల చేసిన గ్రామ కమిటీ సభ్యులు**



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు సుబ్బంపేట గ్రామస్తులు, యువత తెలిపారు. చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండల స్థాయిలలోనీ నూతన సంవత్సర శుభాకాంక్షలతో జనవరి 5వ తేదీ నుంచి టోర్నీ ప్రారంభం అవుతుందని ఈ టోర్నీలో పాల్గొనే జట్లు జనవరి రెండోతారీకు లోపు 8897529795, 9014065937 ఫోన్ ద్వారా తమ టీమ్ ఎంట్రీ నమోదు చేసుకోవాలని నిర్వాహకులు వాసం ముసలయ్య,కుర్సం రాంబాబు, ఉబ్బ చంటి, కాక చందు తెలిపారు. ఎంట్రీ ఫీజు 800 రూపాయలు, ఈ టోర్నీ లో మొదటి బహుమతిగా 20 వేలు, రెండో బహుమతి 15 వేలు, మూడవ బహుమతి 10 వేలు, నాలుగవ బహుమతి 5 వేలు తో పాటుగా షీల్డ్ ఇవ్వబడును. ఈ సమ్మక్క సారక్క వాలీబాల్ టోర్నీలో జట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ఘనంగా అయ్యప్పస్వామి మండల పూజ మహోత్సవాలు, హోమగుండం

పాల్గొన్న డిసిఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొత్వాల

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచలో పేరొందిన అయ్యప్పస్వామి దేవాలయంలో మండలపూజా మహోత్సవంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆలయ ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పలు అగ్నిపునీతులు అయిన అనంతరం,అయ్యప్పల భజన పాటలతో అక్కడి ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మారుమ్రోగింది. కొత్వాల గురుస్వాములతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం స్వామికి వివిధ రకాల పూలతో పుష్పార్చన చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కొత్వాలను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తుందన్నారు. స్వామి వారి మండలపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్,కాల్వ భాస్కర్, గురుస్వాములు నాగేంద్ర స్వామి, రాజలింగం స్వామి, శంకర్ మణియర్ స్వామి, రాంబాబు స్వామి, వెంకన్న స్వామి, వేమారెడ్డి స్వామి, నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ దొరల పాలన అంతమైంది

**-కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం వచ్చింది**
**-ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన లో ప్రజలు సుభిక్షంగా ఉంటారు**
**- ప్రజా సంక్షేమం- అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ దొరల పాలన అంతమైందని, ప్రజా అభివృద్ధి ప్రారంభమైందని, ఇక నుండి ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను అర్హులైన పేద ప్రజలకు అందించడమే లక్ష్యముగా కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాల అమల్లోభాగంగా నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు గ్రామ పంచాయితీ లో గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమస్యలను అధికారుల ద్వారా తెలుసుకొని గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తు లకు ప్రాధాన్యత కల్పించి త్వరతిగా పరిష్కరించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే వీరయ్య నివాసములో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పొదెం మాట్లాడుతూ,జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమే అని, ఎన్నికల్లో నా గెలుపుకై ఓట్లు వేసిన వారికి, ఓట్లు వేయని వారికి కూడ వీరయ్య అభినందనలుతెలుపుతు నియోజకవర్గ ప్రజలే తన దేవుళ్ళు, వారి కష్టాల్లో అండగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భద్రాచలాన్ని ముందుండి అభివృద్ధి చేసే బాధ్యత తనదే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన అంతమైందని, ఇందిరమ్మ ప్రజా పాలన ఏర్పడిందని, ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, పది సంవత్సరాలు, దొరల చేతుల్లో నలిగిపోయి, విసిగిపోయారని, ప్రజల కష్టాల్లో భరోసా కల్పించే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రజల ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.

**-ఐదు పంచాయతీలను తెలంగాణలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాను.**

తెలంగాణ ఏ పడకముందు ఉమ్మడి రాష్ట్రం గా కలిసి ఉన్న ఐదు పంచాయితీలు ఆంధ్రాలో విలీనం కావడంతో భద్రాచల ప్రాంతం అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. గత ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోకపోవడంతో భద్రాచలం మరింత నష్టపోయింది.కాక భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో తీసుకువచ్చి మరింత భద్రాచల ప్రాంతానికి కేసీఆర్ అన్యాయం చేశాడని ఆయన ఆరోపించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వము హయాంలోనే తెలంగాణలోకి తీసుకువచ్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి, దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి తెలంగాణలో5 పంచాయతీలతో పాటు మూడు పంచాయతీలుగా విభజించిన జీవోను రద్దు చేయించుటకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కెసిఆర్ సర్కార్ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి సీఎం హోదాలో పట్టు వస్త్రాలు తీసుకువచ్చే ఆనవాయితీని పక్కన పెట్టాడని, కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చి తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని నిలబెడతారని అన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, కాంగ్రెస్ నాయకులు తమళ్ళ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సుధీర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి, మద్దేటి జయ, కట్ట కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో సింగరేణి ఎన్నికలను పరిశీలించిన ఎమ్మెల్యే



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న సింగరేణి అనుబంధ సంఘాల ఎన్నికలను బుధవారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం. కనకయ్య పరిశీలించారు. ప్రశాంతంగా కొనసాగుతున్న పోలింగ్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూణేం సురేందర్ ఇస్లావత్ రెడ్యా నాయక్, మూడు సంజయ్, వాంకుడోత్ పుణ్య, మధు రెడ్డి, నర్సింగ్ లక్ష్మయ్య, ఇది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అందరికి సమన్యాయం

**- రేపటి నుండి పేదొళ్ళ ఇంటివద్దకే అభయ హస్తం**
**- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలు అంటే ప్రాణమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ప్రజా పాలనపై నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా దిశానిర్దేశం చేస్తున్నామని రేపటి నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజాపాలన విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. రేపటి నుండి గొప్ప శుభదినం అని ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా నిర్భయంగా అందించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందే రాజకీయాలు గ్రామాల్లో ఉండాలని ఆ తర్వాత పేద ప్రజలను ఆదుకునేందుకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వంలా సొంత కార్యకర్తలకే ప్రాముఖ్యత ఉండబోదని ఆ పార్టీ ఈ పార్టీ అనే తారతమ్యాలు లేకుండా అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ లబ్ధి చేకూరే విధంగా చూస్తామన్నారు. నిజమైన అర్హులకు పేదలకు వారు ఏ పార్టీ వారైనా సరే అందరికి సంక్షేమం అందాలన్నదే పార్టీ దృక్పదమని స్పష్టం చేశారు. పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రజా పాలన వచ్చిందని ప్రజా పాలన ఇక మొదలైందని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు దరఖాస్తుతో జత చేయాలని సూచించారు. లబ్ధి పొందడానికి మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల మహిళలకు 2500 ఆర్థిక సాయం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులకు ప్రతి ఏటా ఎకరానికి 15000 అదే విధంగా వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేని వారికి అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, అదేవిధంగా అమరవీరుల మరియు ఉద్యమకారుల కోసం 250 గజాల ఇంటి స్థలం, గృహ జ్యోతి పథకం కింద పేద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, చేయూత పథకం కింద 4000 రూపాయలు పింఛన్, దివ్యాంగులకు 6000 పింఛన్ పొందేందుకు పూర్తిస్థాయిలో ప్రజా పాలన దరఖాస్తులు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. పథకాల పట్ల ప్రజల్లో అనేక సందేహాలు నెలకొన్న విషయాన్ని పరిగణలోకి తీసుకోని అధికారులు సంయమనంతో ప్రజలకు సహకరించి ప్రభుత్వ పథకాలను అందరికి అందించేలా సహకరించాలన్నారు.



## రాజ్యాంగం నుండి సోషల్, సెక్యులర్ పదాలను తొలగించరాదు

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – భారత రాజ్యాంగం నుండి సోషల్, సెక్యూలర్ అనే పదాల తొలగింపు ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలని పాల్వంచ అఖిల భారత ఎస్సి, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు కోరారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మండలకేంద్రంలోని కెటిపిఎస్ పాతప్లాంట్ ఎ.బి.సి స్టేషన్ల స్థానంలో కొత్త పవర్‌ప్లాంట్ నిర్మాణం చేయాలని, ఆర్టిజన్స్‌కు లీవ్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషన్ కల్పించాలని, అసంఘటిత ఎస్సి, ఎస్టి కార్మిక వర్గాలకు రూ. 5లక్షల ఇన్సురెన్స్ కల్పించాలని పేర్కొన్నారు. యువత కోసం కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి యువతకు పూచికత్తు లేనేఇ ప్రభుత్వ రుణాలు మంజూరు చేయాలని, 6 గ్యారంటీలను ఎస్సి, ఎస్టీలకు వెంటనే అమలు పరచాలని, ప్రతి మండల, జిల్లాస్థాయిలో స్టడీ సెంటర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎస్సి, ఎస్టి ఉద్యోగుల యొక్క రిజర్వేషన్ శాతం లెక్కించి ఎస్సి, ఎస్టి బ్లాక్‌లాగ్ పోస్టులు జనరల్ నోటిఫికెషన్ కంటే ముందుగా నోటిఫై చేసి ఉద్యోగ భర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ సంస్థల నామినేటెడ్ పోస్టులలో సామాజిక వర్గాల నుండి అర్హులైన వారిని నియమించాలని, ప్రైవేట్ సెక్టర్‌లలో రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకటరీ జనరల్ రాసూరి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి కాల్వ భాస్కర్‌రావు, పట్టణ అధ్యక్షులు కాల్వ ప్రకాశరావు, పట్టణ కార్యదర్శి ఎలుక రామస్వామి, కాశిమల్ల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించిన డీఎస్పీ

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఆంధ్రప్రదేశ్ రాజమండ్రిలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 2024 జనవరి 5,6,7 తేదీలలో నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికను కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహామాన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు మహాసభల నిర్వాహకులకు కవులకు, కళాకారులకు డీఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత, దర్శకులు. అనంతరం అంతర్జాతీయ తెలుగు మహాసభల సంచాలకులు, గజల్ కవి రాజేష్ మాట్లాడుతూ 3 రోజుల పాటు జరిగే మహాసభలలో ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ నిర్వహణలో వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు, కవిసమ్మేళనం, కథా పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు వంటి అనేక కార్యక్రమాలు వుంటాయని తెలిపారు. సుమారు 70 దేశాల నుండి ప్రతినిధులు, లక్షలమంది సాహితీ ప్రియులు పాల్గొంటారని, 4 రాష్ట్రాల గవర్నర్లను, 2 తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను, మంత్రులను, చలన చిత్ర ప్రముఖులను, సాహితీవేత్తలను ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత దర్శకులు కొత్తపల్లి శేషు పాల్గొన్నారు.



# ఆరుగ్యారంటీలు పేదలకు అందించాలి

- ప్రజల దరఖాస్తులను తిరస్కరిస్తే సహించేది లేదు.
- ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రానివ్వకండి.
- అధికారులు సమన్వయం పాటించాలి.
- ప్రజా పాలన అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాయం.







**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రభుత్వ పాలనలో ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఆరుగ్యారెంటీల పథకాలను పేద ప్రజలకు అందేవిధంగా ఉద్యోగులు నిబద్ధతతో ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం పట్టణ కేంద్రంలో హనుమాన్ ఫంక్షన్‌హాల్‌లో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన అవగాహన సదస్సులో నియోజకవర్గ అన్ని శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులతో మొదటిసారిగా అధికారికంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల పాయం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 28 నుండి జనవరి ఆరో తారీకు వరకు నియోజకవర్గంలో అన్ని గ్రామపంచాయతీలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు దఫాలుగా ప్రజల దరఖాస్తులను స్వీకరించి వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వృద్ధులకు, మహిళలకు వికలాంగులకు, త్రాగునీరు, వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే బాధ్యత స్థానిక అధికారులు తీసుకోవాలని ఆయన ఈ అవగాహన సదస్సులో తెలియచేశారు. అధికారులు సమన్వయం పాటించాలి ప్రజల దరఖాస్తులను తిరస్కరించవద్దు. ప్రజా పాలనలో డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు జరగనున్న ఆయా గ్రామ పంచాయతీలలో ప్రజలు తమ దరఖాస్తులను అధికారులు తిరస్కరించకుండా, ప్రతి ఒక్కరు ఇచ్చినటువంటి ఆరోగ్యానికి సంబంధించిన దరఖాస్తులతో పాటు ఇతరత్రా సమస్యలపై వారి ఇచ్చినటువంటి అర్జీలను తీసుకొని వారికి వారి సమస్యల పట్ల అవగాహన కల్పించే విధంగా సంబంధిత శాఖ అధికారులు వివరణ ఇవ్వాలని ఆయన ఈ కార్యక్రమంలో అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. నిబంధనలకు లోబడి అధికారులు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ప్రజా పాలనలో స్థానిక అధికారులు, ప్రత్యేక అధికారులు వారి ఇచ్చినటువంటి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తారతమ్యం లేకుండా, అన్ని వర్గాల వారికిభేదాలు లేకుండా నిక్షప్రపాతంగా పరిశీలించి ప్రతి పేదవాడికి పథకాలను అందే విధంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎంతటి వారైనా సరే అక్రమాలకు తావివ్వకుండా వ్యవహరించాలని ఆయన అధికారులకు ప్రత్యేకంగా సూచనలు జారీ చేశారు. ప్రజా పాలనలో ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన సహించం. ప్రజా పాలన ప్రభుత్వ పాలనలో అధికారులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, మేజర్ గ్రామపంచాయతీలలో వారు ఏర్పాటు చేసిన కౌంటర్స్ సరిపోక ప్రజలు ఇబ్బంది పడతారని అవకాశం ఉన్నంత వరకు అధిక మొత్తంలో ఏర్పాటు చేసి, ప్రతి ఒక్క దరఖాస్తు దారుడు ఆరుగ్యారెంటీల పథకానికి సంబంధించిన రసీదును వారికి అందజేస్తూ వారు అందించిన అర్జీలను భద్రపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, జిల్లా కోఆప్షన్ ఎండి షరీఫుద్దీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గంలో ఏడు మండలాలకు సంబంధించిన తహసిల్దారులు, మండల అభివృద్ధి , స్పెషల్ ఆఫీసర్స్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీల అమలుకై గ్రామ సభలు




**– అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) – అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన గ్రామసభలు విజయవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, పలు శాఖల అధికారులతో ప్రజాపాలన దరఖాస్తులు, గ్రామసభలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రభుత్వమే' ప్రతి ఇంటికి ఉచితంగా దరఖాస్తును అందజేయడం జరుగుతుందన్నారు. ఒకే దరఖాస్తులు ఐదు పథకాలకు సంబందించిన పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును నమోదు చేసుకొని రసీదును ఇవ్వడం జరుగుతుందని, అధికారులు గ్రామసభలో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు లయన్స్ క్లబ్‌చే రక్షణ గొడుగుల పంపిణీ




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో పేద వీధి వ్యాపారులకు రక్షణ గొడుగులను పంపిణి కార్యక్రమాన్ని అధ్యక్షులు లయన్ చేపూరి బ్రహ్మచారి సారధ్యంలో బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణాపరిధిలోని పోస్టాఫీస్ రోడ్డులో ఈ సేవ పరిసర ప్రాంతాలలో గల కూరగాయలు అమ్ముకొని జీవించే వారిని ఆదుకోవాలని దృఢ సంకల్పంతో ఉచితముగా గొడుగుల పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ సర్వీస్ టీం కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ, క్లబ్ సెక్రటరీ లయన్ మాడిశెట్టి రాజమనోహర్, కోశాధికారి కాట నవీన్, పుట్టా నాగేశ్వరరావు, పొట్రు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో పోలింగ్ 97% శాతం.



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌లో సింగరేణి కాలనీస్ అనుబంధ సంఘాల పోలింగ్ బుధవారం 97% పోల్ అయినట్లు ఆర్ఐఓ సాయిబాబా తెలిపారు. ఓపెన్‌కాస్ట్‌లో 122 ఓట్లకు గాను 118 ఓట్లు పోలై 97% నమోదైనట్లు తెలిపారు. పోలీసు బందోబస్తు మధ్య ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కొనసాగినట్లు తెలిపారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా నడిపింటి మధు నియామకం

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)**

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన సీనియర్ నాయకులు నడిపింటి మధుని ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు మండల కేంద్రంలో ఆయనకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ నడిపింటి మధు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు నడిపింటి మధు మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనకు ఇచ్చినటువంటి బాధ్యతలను కచ్చితంగా నిర్వహిస్తూ రానున్న ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో ఘనమైన మెజార్టీతో పార్టీని గెలిపించుటకు పార్టీని ప్రతి గడపగడపకు తీసుకెళ్లి పార్టీని గెలిపించుటకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నల్లగట్ల రఘు, జిల్లా సీనియర్ నాయకులు పాక వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ బూర్గుల కరుణాకర్, పినపాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు పెరమళ్ళ మోహన్, బీవీఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఇసంపల్లి శివ, మణుగూరు మండల అధ్యక్షుడు పీక మల్లికార్జునరావు, ముస్లిం మైనార్టీ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు రఫీ, ముస్లిం మైనారిటీ అశ్వాపురం మండల అధ్యక్షులు ఎస్కే నవాబ్, క్రిస్టియన్ మైనార్టీ డబ్ల్యు సి కుమార్తదితరులు పాల్గొన్నారు.